## సామాజిక అసమానతనలు తొలగించడమే పూలే ఆశయం



5


# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )

శనివారం 12 ఏప్రిల్ 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ


# భూభారతిని ప్రజలకు అంకితం చేస్తాం

- ఈ నెల 14న శిల్పారామం వేదికగా
- సీఎం చేతుల మీదుగా ఆ కార్యక్రమం నిర్వహణ
- ధరణి పేరుతో గత ప్రభుత్వం ఇష్టారాజ్యం..
- ఒక కోటి 57 లక్షల ఎకరాలను విదేశీ సంస్థలకు తాకట్టు
- మీడియాతో మంత్రి పొంగులేటి హాట్ కామెంట్స్
- పేదవాని ఇంటికి అనుకోని అతిథిలా మంత్రి శీనన్న రాక
- సన్నబియ్యంతో భోజనం చేసిన మంత్రి



**వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి**

రెవెన్యూ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు కొత్తగా తీసుకువచ్చిన భూ భారతి చట్టాన్ని ప్రజలకు అంకితం చేసే కార్యక్రమం ఈ నెల 14వ తేదీన అంబేద్కర్ జయంతి రోజున సాయంత్రం ఐదు గంటలకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా జరగనుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రోజు మణుగూరులోని పినపాక శాసనసభ్యులు క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం మిగతా 2లో..

## వరంగల్ సభకు దండుకట్టండి

- పాతికేళ్ల పార్టీ సభ దద్దరిల్లాలి
- గ్రామ గ్రామాన గులాబీ జెండా ఎగరాలి
- రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

4



## నిరంతరాయ శ్రమతో ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చు

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- జీవితంలో యువత ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి



3



## గాడ్సే వారసులను అడ్డుకుందాం రండి!

- డిసిసి నేత దుర్గాప్రసాద్

3

# అనుకోని అతిథి

## పేదింట భోజనం చేసిన మంత్రి శీనన్న



**వనం నాగయ్య, కెరటం న్యూస్**

ఒక పేదింటికి అనుకోని అతిథి రావడంతో ఆ కుటుంబ సభ్యుల్లో ఆనందం వెల్లివిరిసింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... మణుగూరు మండలం కూనవరంలో సన్న బియ్యం లబ్ధిదారురాలు సుబ్బలక్ష్మి ఇంట్లో భోజనం చేసిన తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి... ఆయన వెంట ఎంపీ పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, కలెక్టర్, ఐటీడీఏ పీఓ, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య తదితరులు ఉన్నారు.

## మహోన్నతుడు పూలే...

- టీఎన్జీఓస్ నేత గుంటుపల్లి



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

సామాజిక సంస్కర్త జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా శుక్రవారం టీఎన్జీవోస్ భవన్ నందు ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా కార్యవర్గం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే మహారాష్ట్రలో జన్మించిన గొప్ప సామాజిక సంస్కర్త అని తను కుల వ్యవస్థ, అస్పృశ్యతకు వ్యతిరేకంగా పోరాడారని మహిళలు, దళితుల హక్కుల కోసం జీవితాంతం అవిశ్రాంతంగా కృషి చేశారని అన్నారు. 1848లో అమ్మాయిల కోసం తొలి పాఠశాలను ప్రారంభించారని, సత్యశోధక్ సమాజ్ ద్వారా సామాజిక సమానత్వం కోసం పనిచేసిన జ్యోతిరావు పూలేను ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయాలను కొనసాగించాలని కోరారు. కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబా పూలే గారి జయంతి సందర్భంగా ఆయన ప్రారంభించిన సామాజిక విప్లవం- అది విద్య ద్వారా స్వేచ్ఛ, న్యాయం మరియు గౌరవం పొందే దిశగా నడిపింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ యూనియన్ నాయకులు వల్లపు వెంకన్న, కె.దుర్గాప్రసాద్,జైపాల్, టి.శ్రీకాంత్, పి.రాధాకృష్ణ, బి.చందు,లలితకుమారి, ప్రభాకర చారి, వై.శ్రీనివాసరావు, కె.రుక్మరావు, వీరన్న,సైదులు, మన్మథ రావు, ఎస్.వెంకటరెడ్డి, ఎన్.విజయ, కె.రాజు, భాస్కర్, రాజు, దిలీప్, కనక రావు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతిని ప్రజలకు అంకితం చేస్తాం

(మొదటిపేజీ తరువాయి..)

నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .... ఇందిరమ్మ ప్రభుత్వంలో ఏదైతే ఒక మైలురాయిగా పేదవాడికి కష్టంతో సంపాదించుకున్న భూములను భద్రత కల్పించే ఒక అద్భుతమైన భూభారతి చట్టం 2025 ని అన్ని జిల్లా కలెక్టర్లు రెవెన్యూ ఇన్స్పెక్టర్లను ఈ సభకి ఆహ్వానించి, రాష్ట్రంలోనీ మారుమూల ప్రాంతంలో ఉండే భూములను ఆసాములకు ద్వారా మనస్ఫూర్తిగా ఈ వేదిక ద్వారా ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభిస్తున్నా మని ఆయన అన్నారు. ప్రభుత్వంపై



ఎంతమంది, ఎన్ని శక్తులు, కుట్రలు కుతంత్రాలు పన్నిన ప్రజల దీవెనలు ఉన్నంతకాలం ఈ ప్రభుత్వాన్ని ఎవరు ఏమి చేయలేరని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం ధరణి ప్రవేశ పెట్టి ఒక కోటి 57 లక్షల ఎకరాలను విదేశీ సంస్థలకు తాకట్టు పెట్టిందని విమర్శించారు. ధరణి మూడేళ్ల పాటు అమల్లో ఉన్న రూల్స్ ను రూపొందించలేదని.... కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిన భూభారతి చట్టానికి చట్టం రూపొందించిన అనతి కాలంలోనే రూల్స్ ను రూపొందించమని తెలిపారు. దీని ద్వారా చిన్న సమస్య కూడా క్షణాల్లో ప్రకారం అయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్,పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యలమందల జగదీష్ జన్మదిన వేడుకలు





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

నాయి బ్రాహ్మణ సంఘం నగర అధ్యక్షుడు జగదీష్ పుట్టిన రోజు వేడుకల సందర్భంగా ఆయన అభిమానులు,సంఘ సభ్యులు, సహచర జర్నలిస్టులు పుట్టిన రోజు వేడుకలు నిర్వహించా రు. కమ్యూనిటీ హాలు లో తెలుత సరిత క్లినిక్ సెంటర్లోని నాయి బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్ నందు సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.నిరుపేదలకు నిత్యవసర సరుకులు అందిస్తూ అనంతరం జగదీష్ పుట్టిన రోజు సందర్భంగా వందనం గ్రామంలోని ఇటీవల కాలంలో మరణించిన మంచికంటి రాములు,నేరడ గ్రామానికి చెందిన శ్రీపతి రాములు,ఖమ్మం నగరంలోని చెరువు బజారుకు చెందిన మేడిపల్లి రాము కుటుంబాల కు తొమ్మిది రకాల నిత్యవసర సరుకుల తో పాటు 25 కేజీల బియ్యం అందించారు. ఈ సందర్భంగా మన సంఘం ఎప్పుడూ అండగా ఉంటుందని వారికి భరోసా కల్పించారు. సామాజిక సంఘాల ఆధ్వర్యంలో అనంతరం నగర ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ నందు యూనియన్ నాయకులు, కెమెరామాన్లు,టౌన్ రిపోర్టర్లు,పత్రికా విలేకరులు, ఉద్యమ నాయకులు, దొడ్డి కొమరయ్య సహాయ నిర్మాతలు,అనంతరం రేవతి సెంటర్లో సాయి, శుభం,గణేష్ యూత్ ఆధ్వర్యంలో,ఖానాపురం రామాలయం నరేష్, నాగేశ్వరరావు,పవన్, దేవిష్ యూత్ ఆధ్వర్యంలో, పాండురంగాపురం వీరేష్ సాయి, రానా, యూత్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర నాయి బ్రాహ్మణ సంఘ కుల పెద్దలు,ప్రెస్ క్లబ్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారునికి ఫ్లూట్ బహుకరించిన ఎంపీ రవిచంద్ర





**భద్రాచలం, కెరటం న్యూస్**

భద్రాచలంకు చెందిన తెలంగాణ ఉద్యమకా రుడు, ఫ్లూట్ వాయిద్య కళాకారుడు తూతిక ప్రకాష్ కు రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర రూ. 30 వేల విలువ చేసే అధునాతన ఫ్లూట్ పరికరాలను బహుకరించా రు. నియోజకవర్గ పార్టీ సమావేశంలో ఆయన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావుతో కలిసి వాటిని అందజేశారు. ప్రకాష్ కు కేసీఆర్ అన్న, బీఆర్ఎస్ పార్టీ అన్న అభిమానం ఎక్కువ ఎక్కడ పార్టీ సభలు జరిగినా.. ఉప ఎన్నికలు జరిగినా అక్కడికి వెళ్లి బీఆర్ఎస్‌కు అనుకూలం గా ప్రచారం చేస్తుంటాడు. 2023 జనవరి 18న ఖమ్మంలో జరిగిన బీఆర్ఎస్ ఆవిర్భావ సభ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు సూచన మేరకు ఎంపీ రవిచంద్ర ఆయనకు కొత్త మోటార్ సైకిల్‌ను బహుకరించారు. తనకు ఫ్లూట్ వాయిద్యం లో ఉన్న అనుభవం, సరైన పరికరాలు లేక సాధన చేయలేకపోతున్న విషయాన్ని ఎంపీ రవిచంద్ర దృష్టికి తీసుకెళ్లగా.. ఆయన తక్షణమే ఫ్లూట్ వాయిద్య పరికరాల కొనుగోలుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆ మేరకు కొనుగోలు చేసిన పరికరాలను శుక్రవారం భద్రాచలంలో అందజేశారు. ఈ సందర్భంగా ప్రకాష్ ను ఎంపీ రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు లు శాలువాతో సత్కరించారు.

# నిరంతరాయ శ్రమతో ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చు

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- జీవితంలో యువత ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

నిరంతరాయ శ్రమతో జీవితంలో మనం నిర్దేశించుకున్న ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చుని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం స్థానిక బొమ్మ విద్యా సంస్థల్లో నిర్వహించిన 12వ జాతీయ స్థాయి సాంకేతిక, సాంస్కృతిక ఉత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ యువతకు తమ లక్ష్యంపై స్పష్టత అవసరమని అన్నారు. చిన్నతనం నుంచి ఇతరుల గైడెన్స్ తో మనం ఈ స్థాయికి వచ్చామని, ప్రస్తుతం మనకు ఏం కావాలి, మనం ఏం సాధించాలి అనే ప్రశ్న వేసుకుని ఆ దిశగా ప్రయాణం ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. యువత జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, చిన్న, చిన్న సాధనలకు సంతృప్తి చెందవద్దని, శాస్త్రవేత్త అయితే ఇస్రోలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని, ఐటీ రంగంలో ఎదగాలి అనుకుంటే గొప్ప కంపెనీల సీఈఓ స్థాయికి చేరుకోవాలనీ, ఐఏఎస్, ఐపిఎస్, ఉన్నతమైన స్పెషలిస్ట్ వైద్యులు, మరో నలుగురికి ఉపాధి కల్పించేలా పెద్ద పరిశ్రమ ఏర్పాటు వంటి లక్ష్యాలను పెట్టుకోవాలని అన్నారు. యవ్వనంలో మనకు సంపూర్ణ శక్తి ఉంటుందని, వీటిని సంపూర్ణంగా వినియోగించుకుని గొప్ప స్థాయికి ఎదగాలని కలెక్టర్ తెలిపారు. జీవితంలో శ్రమ లేకుండా




మనకు ఏదీ రాదని, ధైర్యం దృఢ సంకల్పంతో పాటు శ్రమ కలిస్తేనే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. ఒకే రోజు ఏది సాధించలేమని, ప్రతి రోజు నిరంతరాయంగా కృషి చేస్తే మంచి ఫలితాలు లభిస్తాయని అన్నారు. యువత కాంపౌండింగ్ కాన్సెప్ట్ పై అవగాహన




పెంచుకోవాలని, ప్రతి రోజు కొంత అదనపు శ్రమ మనం నిరంతరాయంగా పెడితే అద్భుత ఫలితాలు వస్తాయని అన్నారు. మనందరికీ 35 నుంచి 40 సంవత్సరాల వరకు మాత్రమే పని చేసే అవకాశం ఉంటుందని, దీనిని సరిగ్గా వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. మనం చేసే పని శాశ్వతంగా ఉండి పోతుందని, అదే మనకు గుర్తింపు తీసుకొని వస్తుందని అన్నారు. మనం గొప్ప స్థాయి చేరుకున్న తర్వాత మరో 10 మందికి సహాయం చేయాలని, మన గ్రామాన్ని, ఊర్లను అభివృద్ధి చేసేందుకు మరింత తోడ్పాటు అందించాలని అన్నారు. ఈ సందర్భంగా ఇస్రో మాజీ సీనియర్ శాస్త్రవేత్త డా. గంజి వెంకట నారాయణ ను కలెక్టర్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బొమ్మ విద్యాసంస్థల చైర్మన్ బొమ్మ రాజేశ్వర రావు, వైస్ చైర్మన్ బొమ్మ సత్య ప్రసాద్, ఇస్రో మాజీ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ గంజి వెంకట నారాయణ, సైకాలజిస్ట్ డాక్టర్ అశోక్ పరికిపండ్ల, బొమ్మ కళాశాల ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బిక్షం, బొమ్మ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయ్ భాస్కర్, బొమ్మ అకడమిక్ డీన్ ప్రొఫెసర్ కిరణ్ జ్యోతి, బొమ్మ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రంజిత్, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలేకు ఎంపీ రవిచంద్ర నివాళి




**భద్రాచలం, కెరటం న్యూస్**

మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆయనకు నివాళులు అర్పించారు. బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావుతో కలిసి భద్రాచలం లోని రెడ్డి సత్రంలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశంలో పాల్గొన్నారు. పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి ఎంపీ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రవిచంద్ర మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని శ్లాఘించారు. సమాజంలో కుల, లింగ వివక్షతకు తావు లేకుండా అన్ని వర్గాలకు విద్య అందాలని, విద్య ద్వారానే బలహీన వర్గాలు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని ఆ రోజుల్లోనే భావించిన గొప్ప నాయకుడు పూలే అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే చూపిన మార్గంలో నడుస్తూ, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ ఆయా వర్గాల సంక్షేమానికి విశేషంగా కృషి చేశారని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధనలో బడుగు, బలహీన వర్గాల వారందరము భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగాల రాజేందర్, నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ మానే రామకృష్ణ, నాయకులు రావులపల్లి రాంప్రసాద్, వివిధ మండలాల పార్టీ బాధ్యులు రాంబాబు, నర్సింహా మూర్తి, దొడ్డి తాతారావు, ఆకోజు సునీల్, కృష్ణారెడ్డి, కణితి రాముడు, బోదెబోయిన బుచ్చయ్య, రేసు లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# గాడ్సే వారసులను అడ్డుకుందాం రండి!

- డిసిసి నేత దుర్గాప్రసాద్





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

దేశానికి స్వాతంత్రం వచ్చిన ఆరు నెలల్లోనే గాంధీజీ పై గాడ్సే తూటా పేల్చి హత్య చేశాడని, గాడ్సే ఆలోచన ధోరణిని అవలంబిస్తున్న ఆయన వారసులను అడ్డుకుందామని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజల హక్కులకు భంగం కలిగిస్తున్న బిజెపి పాలకుల అప్రజాస్వామిక విధానాలను తిప్పి కొట్టాలని కోరారు. రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ, రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ, అప్రజాస్వామిక పాలన సాగిస్తున్న బిజెపి విధానాలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలను కాంగ్రెస్ పార్టీ ఖమ్మం నగరంలో నిర్వహిస్తుంది. ఖమ్మం నగరం 47,35 డివిజన్లో కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమాలు నిర్వహించింది. ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ అధ్యక్షుడు, ఖమ్మం 3 టౌన్ ఏరియా కో-ఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ అధ్యక్షతన నాళం సతీష్, యూసఫ్, వెన్నా పండు, బాలిని శ్రీనివాస్ నేతృత్వంలో నిరసన కార్యక్రమాలు జరిగాయి. కాలవొడ్డు రాజీవ్ గాంధీ విగ్రహం నుండి బురద రాఘవపురం అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు నేతలు డివిజన్ కేంద్రాలలో సభలు నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనను కాపాడుకుంటూ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాలతో కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ, అప్రజాస్వామిక పాలన సాగిస్తున్న బిజెపి విధానాలను ప్రజలు నిరసించాలన్నారు. దేశాన్ని పదేళ్లగా పాలిస్తున్న బిజెపి రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ అప్రజాస్వామిక విధానాలకు పాల్పడుతోందన్నారు. రాజ్యాంగం చూపిన మార్గంలో పయనిస్తూ దృఢమైన సమాజాన్ని నిర్మిద్దామని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాయల నాగేశ్వరరావు (రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్) పాల్గొని ప్రసంగించారు . కాంగ్రెస్ నేతలు మిక్కిలినేని నరేంద్ర , కొప్పెర ఉపేందర్, కన్నం ప్రసన్న కృష్ణ, ముస్తఫా రఫీద బేగం,బాణాల లక్ష్మణ్, నరాల నరేష్, బోజేడ్ల సత్యనారాయణ, సింగం అంజయ్య, రావు, వెంకన్న, బాలిని రమేష్, జాకీర్, నిమ్మలబోయిన సురేష్, జానీ మియా, బద్రి, జానీ, రేగు లింగుస్వామి,మరాఠీ రమేష్,గోపి, బొమ్మ ఉదయ్, లక్కీ ఉపేందర్, సముద్రాల శ్రీనివాస్, పత్తికొండ శ్రీను, రషీద్, రజ్జి, తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి సత్తా చాటాలి

- ఎంపీ వద్దిరాజు



**కల్లూరు, కెరటం న్యూస్ ప్రతినిధి**

బీఆర్ఎస్ రజతోత్సవ సభ జయప్రదం చేయడంలో సత్తుపల్లి నియోజకవర్గ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొనాలని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. శుక్రవారం కల్లూరు మండలంలోని డీఎన్ పీ ఫంక్షన్ హాలులో మండల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. సమావేశంలో సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తో కలిసి ఎంపీ రవిచంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభ రాష్ట్రంలో కనీవినీ ఎరుగని రీతిలో జరుగుతుందని అన్నారు. 10 లక్షల మంది తో జరిగే సభకు గ్రామ గ్రామం నుంచి పార్టీ కార్యకర్తలు బయలుదేరి రావాలని పిలుపునిచ్చారు. రజతోత్సవ సభ రాష్ట్రంలో గులాబీ పండగ వలె జరుపుకుంటున్నామని.. ఈ పండుగలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. కల్లూరు మండలం నుంచి పెద్ద ఎత్తున కదలిరావాలని వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు.

## పాలడుగు సమస్యలపై ఆందోళన



**వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి**

వైరా మండలం పరిధిలోని పాలడుగు గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూసిపిఐ(ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం వద్ద ఆందోళన, ధర్నా చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం పాల్గొని మాట్లాడుతూ గత మూడు రోజులుగా గ్రామంలోని స్థానిక సమస్యలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు గురించి ఇంటింటికి సర్వే చేసి పలు రకాల సమస్యలను అధ్యయనం చేయడం జరిగిందని తెలిపారు. గ్రామంలో సంవత్సర కాలం నుండి మిషన్ భగీరథ మంచినీరు రాక త్రాగు నీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అదేవిధంగా చాలాకాలం నుండి వీధి లైట్లు వెలగక రాత్రి సమయంలో ప్రమాదాలకు గురవుతు న్నారని అన్నారు. ఉపాధి హామీ పని అందరికీ కల్పించడం లేదని, ఉపాధి పని బిల్లులు చాలా కాలం నుండి రావడం లేదని, పంచాయతీ కార్మికులకు వేతనాలు అందడం లేదని, అదేవిధంగా అంతర్గత రోడ్లు గుంతలు పడి వర్షాకాలంలో నడవడానికి ఇబ్బందిగా తయారయ్యాయని, అట్టి రోడ్లను సి.సి. రోడ్లు వేయాలని, పాలడుగు గ్రామం నుండి రాపల్లి గ్రామంకు వెళ్లే రోడ్డు నిర్మాణం చేయాలని, రేషన్ కార్డులు సమస్య, వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళల పెన్షన్లు తదితర సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ సిపిఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం వద్ద ఆందోళన, ధర్నా చేపట్టడం జరిగిందని ఆయన అన్నారు. సమస్యలు అన్నింటినీ వెంటనే పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ ధర్నా ప్రదేశం నుండి భగీరథ మంచి నీటి సమస్యపై సంబంధిత ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ అధికారులతో, వీధి లైట్ల సమస్య లపై ఎంపీడీవో, ఎంపీవోలతో మాట్లాడి సమస్యలు పరిష్కారం కొరకు హామీ ఇస్తేనే ఆందోళన విరమిస్తామని చెప్పడంతో అధికారులు సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించడం జరిగింది. ఇచ్చిన హామీలు నెరవేర్చక పోతే ఎప్రిల్ 21వ తేదీన తాహసిల్దార్ కార్యాలయం వద్ద జరిగే మహాధర్నాకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా రూరల్ మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, వైరా డివిజన్ కమిటీ సభ్యులు తోట నాగేశ్వరరావు, పాలడుగు గ్రామ కార్యదర్శి షేక్ మజీద్ బి, షేక్ షైనాబి, షేక్ రెహనా, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పట్టు పురుగుల పెంపకంపై అవగాహన



**వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి**

ఖమ్మం జిల్లా వైరా మండలంలోని, రెబ్బవరం, గన్నవరం, గ్రామాల నుండి సుమారు 30మంది కొత్త రైతులు, రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలో ఉన్న కోరింత కుంట గ్రామం లో పట్టుపురుగుల చేపడుతున్న రైతుల మల్బరీ తోటలను, పంటలను సందర్శించారు, కొత్త రైతులకు జిల్లా పట్టు రైతుల సంఘం అధ్యక్షుడు శ్రీను నాయక్, తోట సాగు విధానము పంట తీసే విధానము , సాగు చేయడం వలన కలుగు లాభ నష్టాల గురించి వివరించారు, రైతుల వెంట ఖమ్మం జిల్లా పట్టు పరిశ్రమ ఉప సంచాలకులు ముత్యాలు, ఖమ్మం జిల్లాలో పనిచేయు చున్న సహాయ సాంకేతిక పట్టు పరిశ్రమ అధికారులు కామేశ్వరరావు దేవరాజు హాజరయ్యారు. ముత్యాలు డీడీ గతము లో ఈ జిల్లాలో పనిచేసినందున వారు వస్తున్నారు అని తెలిసి వారి సలహాలు సూచనలు పొందడానికి చాలా మంది రైతులు విచ్చేసారు ఈ కార్యక్రమంలో డీడీ మత్యాలు రైతులు రవీందర్ ప్రకాష్ దసరు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ సభకు దండుకట్టండి

- **పాతికేళ్ల పార్టీ సభ దద్దరిల్లాలి**
- **గ్రామ గ్రామాన గులాబీ జెండా ఎగరాలి**
- **రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర**

**భద్రాచలం టౌన్, కెరటం న్యూస్**

బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు భద్రాచలం నియోజకవర్గం నుంచి గులాబీ శ్రేణులంతా దండుకట్టాలని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు. పార్టీ పాతికేళ్ల సభ కనీవినీ ఎరుగని రీతిలో జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. భద్రాచలం నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం పార్టీ ఇంచార్జ్ మానె రామకృష్ణ అద్యక్షతన స్థానిక రెడ్డి సత్రంలో జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ రవిచంద్ర వరంగల్ సభ విజయవంతానికి పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఏప్రిల్ 27 గులాబీ పార్టీ పండుగ రోజని, ఆ రోజు గ్రామ గ్రామాన గులాబీ



జెండాలు రెపరెపలాడాలని అన్నారు. మీరంతా కష్టపడి గెలిపిస్తే.. ఇక్కడి ఎమ్మెల్యే మిమ్మల్ని, పార్టీని ద్రోహం చేసి వెళ్లిపోయారు. అయినా బాధ లేదు. రేపో మాపో మళ్లీ ఉప ఎన్నికలు రాబోతున్నాయి. ఈ ఎన్నికల్లో కచ్చితంగా బీఆర్ఎస్ పార్టీ మళ్లీ గెలవడం ఖాయం. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని అంశాల్లో విఫలమవుతోంది. హామీల అమలు దగ్గర నుంచి, పాలనా పరమైన నిర్ణయాల వరకు అభాసుపాలవుతోందని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తే సహించేది లేదని.. కార్యకర్తలకు అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. పినపాక



మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు మాట్లాడుతూ వరంగల్ సభ దిగ్విజయానికి అందరూ కలిసి కట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగాల రాజేందర్, నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ మానే రామకృష్ణ, నాయకులు రావులపల్లి రాంప్రసాద్, వివిధ మండలాల పార్టీ బాధ్యులు రాంబాబు, నర్సింహ మూర్తి, దొడ్డి తాతారావు, ఆకోజు సునీల్, కృష్ణారెడ్డి, కణితి రాముడు, బోదెబోయిన బుచ్చయ్య, రేసు లక్ష్మీ, సీతా మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

- **జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

రైతన్నలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, చెడు అలవాట్లను మెల్ల, మెల్లగా మాని వేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం ఖమ్మం రూరల్ మండలం కాచిరాజుగూడెంలో ఆంధ్రా బ్యాంక్ కర్షక సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై క్షేత్ర స్థాయిలో రైతులతో ఇంటారాక్ట్ అవుతున్న సమయంలో మనకు పూర్వపు జనరేషన్ తాతలు, బామ్మలు మన కంటే మంచి ఆరోగ్యంతో ఉండటం గమనించామని అన్నారు. నేడు వైద్య శిబిరం ద్వారా పరీక్షలు నిర్వహించుకుని అవసరమైన జాగ్రత్తలు



పాటించాలని అన్నారు. రైతుల ఆరోగ్యం కన్నా ముఖ్యమైన అంశం మరొకటి లేదని అన్నారు. రెవెన్యూ, వ్యవసాయ శాఖ రైతుల కోసం మాత్రమే ఉందని, రైతుల కష్టాలను తొలగింపుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని, ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులు నమ్మకం కోల్పోవద్దని, మా స్థాయిలో ఉన్న సమస్యలను సంపూర్ణంగా పరిష్కరిస్తామని అన్నారు. రైతులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, చెడు అలవాట్లను వదిలి వేయాలని కలెక్టర్ సూచించారు. లంగ్స్, లివర్ కిడ్నీ వంటి శరీర అవయవాలను మనం కాపాడుకోవాలని, ఇప్పటికే కాలుష్యం కారణంగా కొంతమేర ఆహారం కలుషితం అవుతుందని, దీనికి చెడు అలవాట్లు తోడైతే ఆరోగ్యం మరింత క్షీణిస్తుందని కలెక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. మనం తినే ఆహారంపై తప్పనిసరిగా శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ తెలిపారు. ఇంటిలో ఉన్న యువకుల ఆహారపు అలవాట్లు గమనించాలని, పౌష్టికాహారం తీసుకునేలా ప్రోత్సహించాలని, వారికి చెడు అలవాట్లు ఏవైనా ఉన్నాయోమో అని ఎప్పటికప్పుడు గమనిస్తూ వారిని సరైన మార్గంలో నడపాలని, ఆరోగ్యానికి మించి ఆస్తి మనం ఏమి ఇవ్వలేమని, ఆరోగ్యం, చదువు ఇది మాత్రమే మన పిల్లలకు మనమిచ్చే ఆస్తులను కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎబిఎఫ్ఎస్ఎస్ చైర్మన్ బీరెడ్డి నాగ చంద్రారెడ్డి, జిల్లా సహకార అధికారి గంగాధర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి, ఖమ్మం రూరల్ ఎంపిడివో కుమార్, తహసీల్దార్ రాంప్రసాద్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మనువాదంపై పోరాడడమే ఫూలేకు అర్పించే నిజమైన నివాళులు

**ఖమ్మం కెరటం న్యూస్**

మనువాదంపై పోరాటాలు చేయడమే నేడు జ్యోతిరావు ఫూలేకు అర్పించే నిజమైన నివాళి అని, మహనీయుల మాసమైన ఏప్రిల్ నెలలో కుల వివక్షపై ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలు నిర్వహించాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక నగరంలోని ఎన్ఎస్పి క్యాంపు నందుగల సంఘం జిల్లా కార్యాలయంలో ఫూలే చిత్ర పటానికి మరియు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ముందుగల మహాత్మ జ్యోతిరావు ఫూలే విగ్రహానికి కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముత్తమాల ప్రసాద్, నందిపాటి మనోహర్ లు పూలమాలలు వేసి ఫూలేకు ఘనంగా నివాళు




లర్పించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా నాయకులు బోట్ల సాగర్ అధ్యక్షతన జరిగిన ఫూలే జయంతి సభలో వారు పాల్గొని మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా లేని కుల జాడ్యం మన దేశంలోనే ఉన్నదని, వేల సంవత్సరాలు గా కులం పేరుతో ఆధిపత్యం చేస్తూ సామాజిక, ఆర్థిక దోపిడీ కొనసాగిన దానికి వ్యతిరేకంగా తమ జీవితాంతం పోరాడిన గొప్ప సామాజిక విప్లవకారులని ఫూలే దంపతులను కొనియాడారు. నేడు దేశంలో పాలిస్తున్న ఆర్ఎస్ఎస్, బీజేపీ పాలకులు పచ్చి మతోన్మాద అవకాశవాద రాజకీయాలను నడుపుతూ దేశంలో వైషామ్యాలను రెచ్చగొడుతూ మరల పాతకాలపు నీచమైన రాచరిక వ్యవస్థలోకి తీసుకెళ్ళే దుష్ట ప్రయత్నాలు చేయడం దుర్మార్గమన్నారు. ఫూలే స్ఫూర్తితో సామాజిక, కుల అణచివేతలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు నకరికంటి చిరంజీవి, జె.వెంకన్న బాబు, నర్రా రమేష్, పాపిట్ల సత్యనారాయణ, కొమ్ము శ్రీను, కర్లకుంట నరేష్, చెరుకుపల్లి వీరభద్రం, పగిడిపల్లి వెంకట్రావు, గుర్రం ఉపేందర్, ఆంతోటి రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక అసమానతలు తొలగించడమే పూలే ఆశయం





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

చదువుతోనే జీవితంలో మార్పు సాధ్యమని విద్య యొక్క ప్రాముఖ్యతను చాటి చెప్పిన మహనీయులు మహాత్మా జ్యోతిబా పూలే అని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ మహాత్మ జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకల్లో అదనపు కలెక్టర్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, జ్యోతిబా పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, గతంలో వర్ణ వ్యవస్థ, కుల వ్యవస్థ కారణంగా దళితులు, బడుగు బలహీన వర్గాల పట్ల తీవ్ర వివక్షతకు గురయ్యేవారని అన్నారు. 1827లో మహిళలను సమానంగా చూడటం అనే ఆలోచన కూడా చాలా కష్టమని, అటువంటి పరిస్థితుల్లో మహిళల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయులు పూలే అని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో కీలక పాత్ర పోషించిన మహాత్మా గాంధీ, రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆలోచనలకు కూడా పూలే స్ఫూర్తిగా నిలిచారని అదనపు కలెక్టర్ తెలిపారు. రిజర్వేషన్లకు ప్రాతిపదిక వేసింది కూడా పూలే అని అన్నారు. సామాజిక సమానత్వం సాధన కోసం జ్యోతిబా పూలే అప్పటి సమాజంలో పోరాటం చేశారని, ఆ స్ఫూర్తి మనమంతా తీసుకోవాలని, సామాజిక అసమానతలు దూరం అయ్యేందుకు మన వంతు కృషి చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. విద్య అందరికీ అందాలని పూలే దంపతులు కృషి చేశారని, బాలికల విద్యపై పూలే దంపతులు చిత్తశుద్ధితో పనిచేశారని, స్త్రీలు విద్యావంతులు కావాలని ఆకాంక్షించారని తెలిపారు. మహిళల విద్యకు జ్యోతిబా పూలె ప్రత్యేక కృషి చేశారని, ఆయన భార్యకు ఉన్నతమైన స్థానం కల్పిస్తూ ఆ రోజుల్లోనే సమానత్వం చూపించారని, భర్త ఆశయాలకు జీవితాంతం కృషి చేస్తూ మహిళలను విద్యావంతులు తయారుచేయడంలో సావిత్రిబాయి పూలే నిమగ్నమయ్యారని అదనపు కలెక్టర్ తెలిపారు. జ్యోతిబా పూలె స్ఫూర్తితో మెరుగైన విద్య అందించేందుకు జిల్లాలో పటిష్ట చర్యలు తీసుకున్నామని, విద్య కరికులంలో మార్పులు రావాలని దేశంలోని మహనీయుల జీవిత చరిత్ర వివరాలను చేర్చాలని అదనపు కలెక్టర్ తన అభిప్రాయం వ్యక్తం చేశారు. మహనీయుల ఆశయాల సాధన కోసం, సమాజంలోని వివిధ వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను చివరి అర్హుల వరకు అందే విధంగా ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు చిత్తశుద్ధితో కృషి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా వివిధ సంఘ నాయకులు మాట్లాడారు. అంతకుముందు అదనపు కలెక్టర్, శ్రీ శ్రీ సర్కిల్ లోని మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారి జి. జ్యోతి, కలెక్టరేట్ పరిపాలన అధికారి అరుణ, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీలత, ఓబిసి జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, బీఎస్పీ పార్టీ జిల్లా ఇంచార్జీ అయితగాని శ్రీనివాస్ గౌడ్, జాతీయ బిసి సంక్షేమ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. కృష్ణమాచార్యులు, దాసరి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శివకృష్ణ, దొడ్డి కొమురయ్య సినీ నిర్మాణ కమిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ రెహ్మాన్, తెలంగాణ యాదవ మహాసభ జిల్లా కార్యదర్శి కె.రోశయ్య యాదవ్, తెలంగాణ యాదవ మహాసభ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్సూర్ యాదవ్, ఎంబీసీ రాష్ట్ర కో కన్వీనర్, దూదేకుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు షేక్ షకీన, తెలంగాణ యాదవ సంఘం అధ్యక్షులు, వివిధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, ఉద్యోగులు, సాంస్కృతిక సారధి కళాకారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విద్యను ఆయుధంగా మలచిన సామాజిక ఉద్యమ నేత పూలే

- **సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం**

**వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి**





అణగారిన వర్గాల కోసం విద్యను ఆయుధంగా మలచిన సామాజిక ఉద్యమ నేత పూలే అని, దోపిడీ రహిత సమాజం కోసం జీవితాంతం ఉద్యమించిన సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం అన్నారు. శుక్రవారం పార్టీ వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా పూలే చిత్ర పటానికి పార్టీ జిల్లా నాయకులు భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ మనువాదం, సామాజిక దురాచారాలకు, కుల వివక్షతకు వ్యతిరేకంగా సంస్కరణ ఉద్యమానికి పూలే శ్రీకారం చుట్టారని, స్త్రీ అభివృద్ధి సమాజ అభివృద్ధిగా భావించి స్త్రీ విద్య ద్వారా ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు మహిళల విద్య కోసం 1948లో పాఠశాల స్థాపించి తన ఇంటి నుండి సావిత్రిబాయి పూలేను పాఠశాలకు పంపించారని అన్నారు. సత్యశోధన సమాజాన్ని స్థాపించి బాల్య వివాహాలు, సతీ సహగమనానికి వ్యతిరేకంగా ఉద్యమించారని, వితంతువు వివాహాలు ప్రోత్సహించిన గొప్ప సంఘసంస్కర్తగా పూలే అన్నారు. ఆనాడే పూలే ట్రేడ్ యూనియన్ ఏర్పాటు చేసి కార్మికుల హక్కుల కోసం, 12 గంటల పని కోసం, ఆదివారం సెలవు దినం ప్రకటించాలని ఉద్యమాలు నిర్వహించాలని గుర్తు చేశారు. నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సనాతన ధర్మం పేరుతో మనువాదాన్ని ముందుకు తీసుకువచ్చి మహిళలను వంటింటికి పరిమితం చేయాలని కుట్ర చేస్తుందని అన్నారు. మతోన్మాదం రెచ్చగొట్టే బిజెపి ప్రయత్నాలను తిప్పి కొట్టడమే పూలేకు మనం ఇచ్చే ఘనమైన నివాళులు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, నాయకులు హరి వేంకటేశ్వరరావు, గుడిమెట్ల రజిత, బొంతు సమత, గుడిమెట్ల మోహనరావు, కొంగర సుధాకర్, గుమ్మా నరసింహారావు, షేక్ నాగుల్ పాషా, తోట కృష్ణవేణి, కంసాని మల్లికాంబ, సంక్రాంతి పురుషోత్తమరావు, ఓర్పు సీతారాములు, యనమద్ది రామకృష్ణ, మల్లెంపాటి రామారావు, మాడపాటి మల్లికార్జునరావు, మాడపాటి వెంకటి, కొత్త సీతారామయ్య, కురుగుంట్ల శ్రీనివాసరావు, వడ్లమూడి మధు, మాడపాటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సంస్కర్త జ్యోతిరావు పూలే



**ఖమ్మం బ్యూరో కెరటం న్యూస్**

జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా టిఎన్జీవోస్ భవన్ నందు ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా కార్యవర్గం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాస రావు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే మహారాష్ట్రలో జన్మించిన గొప్ప సామాజిక సంస్కర్త అని తను కుల వ్యవస్థ, అస్పృశ్యతకు వ్యతిరేకంగా పోరాడారని మహిళలు, దళితుల హక్కుల కోసం జీవితాంతం అవిశ్రాంతంగా కృషి చేశారని అన్నారు. 1848లో అమ్మాయిల కోసం తొలి పాఠశాలను ప్రారంభించారని, సత్యశోధక్ సమాజ్ ద్వారా సామాజిక సమానత్వం కోసం పనిచేసిన జ్యోతిరావు పూలేను ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయాలను కొనసాగించాలని కోరారు. కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబా పూలే గారి జయంతి సందర్భంగా ఆయన ప్రారంభించిన సామాజిక విప్లవం అది విద్య ద్వారా స్వేచ్ఛ, న్యాయం మరియు గౌరవం పొందే దిశగా నడిపింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ యూనియన్ నాయకులు వల్లపు వెంకన్న, కె.దుర్గాప్రసాద్,జైపాల్, టి.శ్రీకాంత్, పి.రాధాకృష్ణ, బి.చందు, లలితకుమారి, ప్రభాకర చారి, ఎర్ర మల్ల.శ్రీనివాసరావు, కె.రుక్మరావు, వీరన్న, సైదులు, మన్మథ రావు, ఎస్.వెంకట రెడ్డి, ఎన్.విజయ, కె.రాజు, భాస్కర్, ఇమామ్, రాజు, దిలీప్, కనక రావు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు



**ఖమ్మం బ్యూరో కెరటం న్యూస్**

ఎమ్మెల్సీ మరియు బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ ఆదేశాల మేరకు మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు తెలంగాణ భవన్, జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం, ఖమ్మంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ, మహాత్మా జ్యోతిబా పూలే గారు భారతదేశంలో సామాజిక సమానత్వం కోసం చేసిన పోరాటం, మహిళా విద్యకు ప్రాధాన్యతనిచ్చిన విధానం, మరియు కులవ్యవస్థను ఎదుర్కొన్న ధైర్యం, ఆయన స్థాపించిన సత్యశోధక్ సమాజం ద్వారా సమాజంలో మార్పు తీసుకురావడానికి చేసిన కృషి గురించి ప్రత్యేకంగా చెప్పారు, ఈ సందర్భంగా, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మహాత్మా పూలే గారి ఆశయాలను కొనసాగించేందుకు తమ కట్టుబాటును వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, ఖమ్మం నగర పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, నాయకులు హెచ్ ప్రసాద్, ఆరెంపుల వీరభద్రం, బిచ్చాల తిరుమలరావు, మేకల సుగుణ రావు, భారతి, వుబ్బలపల్లి నిరోషా, మరికంటి వెంకన్న, కోడి రెక్క ఫ్రాన్సిస్, అబ్బాస్, వెంకట్, ఉద్యమకారులు డోకుపర్తి సుబ్బారావు, గుండ్లపల్లి శేషగిరిరావు, లింగనబోయిన సతీష్, కోడిరెక్క ఉమాశంకర్, దరిపెల్లి వీరబాబు, నగర ప్రచార కార్యదర్శి షేక్ షకీనా మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ జార్జి రెడ్డి స్ఫూర్తితో ముందుకు సాగుదాం: పీడీఎస్ యూ

ఖమ్మం టౌన్ కెరటం న్యూస్

అట్టడుగు పేద వర్గాలకు, మహిళలకు, విద్య రావాలని ఆధిపత్య వర్గాలను ఎదిరించి విద్యార్థుల, మహిళల సమస్యలను పరిష్కారం కోసం పోరాడిన జార్జ్ రెడ్డి స్ఫూర్తితో నేటి విద్యార్థులు ముందుకు సాగాలని పి డి ఎస్ యు జాతీయ నాయకులు నామాల ఆజాద్ పిలుపునిచ్చారు. స్థానిక ఖమ్మం నగరంలో పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జార్జిరెడ్డి 53వ వర్ధంతి సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు టి లక్ష్మణ్ అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యూ జాతీయ నాయకులు నమాల. ఆజాద్ జార్జ్ బతికుంటే తమ దౌర్జన్యాలు అవకాశవాదాలు సాగవని మనువాదులు పన్నాగం పన్ని కత్తులతో దాడి చేసి హతమార్చిన నాటి నుండి నేటి వరకు ప్రగతిశీల గొంతులు జార్జి ఆశయాన్ని నినదిస్తూనే ఉన్నాయని వారు తెలిపారు. ఏ ఉన్మాద శక్తులైతే జార్జ్ ని దాడి చేసి చంపారో ఆ భావజాలమే అధికార వర్గాలను పట్టుకొని హింసాయుత పరిపాలన కొనసాగిస్తుంది. నేడు దేశంలో మోడీ నాయకత్వం లోని బిజెపి ప్రభుత్వం మతోన్మాద, మనువాద రాజ్య స్థాపన కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నదన్నారు. మోడీ విధానాలు దేశ లౌకిక వ్యవస్థకు, భిన్నత్వంలో ఏకత్వ స్ఫూర్తికి పెను ప్రమాదకరంగా మారుతూ విద్యా సంస్థలను మత ప్రయోగశాలలుగా మార్చేందుకు, నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకువచ్చి, విద్యారంగాన్ని పూర్తిగా కాషాయీకరించే కుట్రపూరిత చర్యలకు ఒడిగట్టిందని వారు విమర్శించారు. స్కిల్ ఇండియా పేరుతో విద్యార్థులను మోసం చేసేందుకు విద్యారంగాన్ని ప్రైవేటు కంపెనీలకు తాకట్టు పెడుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని కొల్లగొట్టేందుకు పార్లమెంటును సైతం దిక్కరించి యూనివర్సిటీల నూతన ముసాయిదాను ఆమోదించే ప్రక్రియను కొనసాగిస్తున్న తరుణంలో జార్జ్ స్ఫూర్తితో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. పి డి ఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉస్మానియా యూనివర్సిటీలో భారత రాజ్యాంగం పౌరులకు ఇచ్చిన భావ ప్రకటన, స్వేచ్ఛ హక్కులను హరిస్తూ, ధర్నాలు, నినాదాలు, నిరసన ప్రదర్శనలు, చేయరాదని అప్రజాస్వామిక సర్క్యులర్ తీసుకువచ్చిందన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను కార్పొరేట్ గద్దలకు అప్పగించే దుర్మార్గపూరిత చర్యలు చేపడుతున్నదని వారి దుయ్యబట్టారు. ప్రభుత్వం అనుసరిస్తున్న చర్యలను వ్యతిరేకిస్తూ, ప్రశ్నిస్తూ ఉద్యమిస్తున్న విద్యార్థుల గొంతు నొక్కి అక్రమ అరెస్టులకు పాల్పడుతూ, తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారు. పాలకుల విధానాలను విద్యార్థి ,యువత, ప్రగతిశీల శక్తులంతా ఐక్యమై సంఘటితంగా తిప్పి కొట్టాల్సిన అవసరం ఉంది. ఈ సందర్భంలో విద్యార్థి ఉద్యమ కర్తవ్యాలను జార్జిరెడ్డి స్ఫూర్తితో ముందుకు తీసుకుపోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పి డి పి డి ఎస్ యు జిల్లా నాయకులు సాధిక్, సందీప్, అలేఖ్య, స్పందన, శైలజ, అఖిల నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# సామాజిక ఉద్యమకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే : సీపీఎం



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

అట్టడుగు వర్గాల కోసం అసమాన వ్యవస్థపై మొట్టమొదటిసారిగా తిరుగుబాటు చేసిన గొప్ప విప్లవ కారుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు స్థానిక సుందరయ్య భవనంలో జరిగిన పూలే జయంతి కార్యక్రమంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా సిపిఎం డివిజన్ కార్యదర్శి కార్యదర్శి వై విక్రమ్ అధ్యక్షతన జరిగిన జయంతి సభలో నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా లేని కుల జాడ్యం మన దేశంలో ఉందని కులం పేరుతో ఆధిపత్యం చేస్తూ సామాజిక ఆర్థిక దోపిడీ కొనసాగిందని దానికి వ్యతిరేకంగా తన జీవితాంతం పోరాడిన గొప్ప సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు. అణచివేతలకు మరియు అవమానాలకు గురవుతున్న అట్టడుగు వర్గాల ప్రజల తరపున దోపిడీ పీడనలకు వ్యతిరేకంగా వారి జీవితాలలో వెలుగులు నింపిన మహాయోధుడు అణగారిన ప్రజల పక్షాన పోరాటం చేసిన గొప్ప యోధుడు జ్యోతిరావు పూలే అని అన్నారు ఆయన చేసిన త్యాగాలను పోరాటాలను గుర్తు చేసుకుని స్ఫూర్తితో మనం ముందుకు పోవటమే ఆయనకి మనం ఇచ్చే ఘన నివాళి అని అన్నారు. కానీ ఈనాడు మోడీ ప్రభుత్వం పూలే ఆశయాలకు తూట్లు పొడుస్తుంది అని ఆరోపించారు. విద్యారంగంలో పూర్తిగా ప్రయివేటీకరణ కు దార్లు తలుపులు తెరిచి చదువును "కొనే" పరిస్థితిని ఈ ప్రభుత్వం తెచ్చింది అని విమర్శిస్తున్నారు. బలహీన వర్గాల కోసం ప్రభుత్వ విద్యపై నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. విద్యాపై దృష్టి పెడితే దేశం అన్ని రంగాల్లో ముందు వుంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు నాయకులు మెరుగు సత్యనారాయణ దొంగల తిరుపతిరావు ఎంఎ జబ్బార్, ఎస్ మనోహర్ పి రమ్య, భూక్య శ్రీను, బోడపట్ల సుదర్శన్ వై శ్రీనివాసరావు, సదానందం, నెల్లూరి వీరబాబు నాగుల్ మీరా, నర్రా రమేష్, కే వెంకన్న బాబు తుడుం ప్రవీణ్ సుధాకర్, అమరావతి, పగడాల నాగేశ్వరరావు, గుమ్మడి విక్రం రెడ్డి బి సాగర్ పాల్గొన్నారు.